పదవ తరగతి

భౌతిక శాస్త్రము

పీరియడ్ పథకములు

# అధ్యాయం - 03 : కాంతి పరావర్తనం

## పీరియడ్ పథకము - 10 : గోళాకార దర్పణాలకు దర్పణ సూత్రం<br>దర్పణ సూత్రంలో ధన,ఋణ గుర్తుల సాంప్రదాయం

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణము | బోధనాభ్యసన పరికరములు |
|---|---|---|
| **గోళాకార దర్పణాలకు దర్పణ సూత్రం - ఉత్పాదన:**<br>దర్పణ ప్రధానాక్షం పై గల బిందువు O నుండి వచ్చిన కిరణం దర్పణంపై ప్రధానాక్షానికి h ఎత్తులో ఉన్న బిందువు A వద్ద పతనమై, పరావర్తనం చెందాక తిరిగి ప్రధానాక్షం పైగల బిందువు I గుండా వెళ్ళింది. nagamurthy.weebly.com<br>ఇక్కడ AC పతన బిందువు వద్ద దర్పణానికి గీచిన లంబం.<br>పతన కోణం (angle OAC) పరావర్తన కోణం (angle CAI) లు సమానం.<br>$\Delta AOP^I$, $\Delta ACP^I$ and $\Delta AIP^I$ అనే 3 లంబకోణ త్రిభుజాలను పరిశీలించండి.<br>వీటి నుండి $\tan\alpha = P^IA/P^IO = h/P^IO = h/PO$<br>$\tan\beta = P^IA/P^IC = h/P^IC = h/PC$<br>$\tan\gamma = P^IA/P^II = h/P^II = h/PI$<br>h విలువ అతి చిన్నది అయినపుడు, మరియు అతి చిన్న విలువలైన కోణాలకు $P^I$ , P తో ఏకీభవిస్తుంది.<br>అపుడు $P^IO = PO$, $P^IC = PC$, $P^II = PI$.<br>మరియు $\tan\alpha = \alpha$, $\tan\beta = \beta$, $\tan\gamma = \gamma$.<br>కాబట్టి $\alpha = h/PO$ , $\beta = h/PC$ , $\gamma = h/PI$.<br>ఒక త్రిభుజంలో ఒక భుజాన్ని పొడిగించినపుడు ఏర్పడిన బాహ్య కోణం, దాని అంతర అభిముఖ కోణాల మొత్తానికి సమానము.<br>$\Delta AOC$ నుండి, $\beta = \alpha + \theta \rightarrow \theta = \beta - \alpha$<br>$\Delta ACI$ నుండి, $\gamma = \beta + \theta = \beta + \beta - \alpha = 2\beta - \alpha$<br>$\rightarrow \alpha + \gamma = 2\beta \rightarrow h/PO + h/PI = 2\, h/PC \rightarrow 1/PO + 1/PI = 2/PC$<br>**దర్పణ సూత్రములోని వివిధ అంశాలకు పాటించవలసిన సంజ్ఞా సాంప్రదాయం:**<br>1. అన్ని దూరాలను దర్పణ ధ్రువం (P) నుండి కొలవాలి.<br>2. పతన కాంతి ప్రయాణించిన దిశలో కొలిచిన దూరాలను ధనాత్మకంగానూ, కాంతి ప్రయాణ దిశకు వ్యతిరేక దిశలో కొలిచిన దూరాలను ఋణాత్మకంగాను పరిగణించాలి.<br>3. వస్తువు ఎత్తు (Ho) , ప్రతిబింబం ఎత్తు(Hi) లను ప్రధానాక్షానికి పైవైపు ఉన్నపుడు ధనాత్మకంగాను, ప్రధానాక్షానికి క్రింది వైపు ఉన్నపుడు ఋణాత్మకంగాను పరిగణించాలి.<br>సంజ్ఞా సాంప్రదాయాన్ని అనుసరించి PC, PO మరియు PI ల విలువలు<br>వక్రతా వ్యాసార్ధం $PC = -R$ ; వస్తువు దూరం $PO = -u$<br>ప్రతిబింబ దూరం $PI = -v$ అపుడు<br>విలువలను సంబంధిత సమీకరణంలో ప్రతిక్షేపించిన<br>$2/-R = 1/-u + 1/-v \rightarrow 2/R = 1/u + 1/v$<br>వక్రతా వ్యాసార్ధం (R) = 2 (నాభ్యాంతరం) = 2f<br>$2/2f = 1/u + 1/v \rightarrow 1/f = 1/u + 1/v$<br>ఈ దర్పణ సూత్రాన్ని ప్రతిసందర్భంలోను సంజ్ఞా సాంప్రదాయాన్ని అనుసరించి ఉపయోగించాలి. | **చర్చ :** దర్పణ సూత్రము ఉత్పాదన గురించి చర్చించును.<br>**వివరణ:** దర్పణ సూత్రము మరియు ఇందలి గణిత భావనలను గురించి వివరించును..<br><br><br> | |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com